తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం-01- జులై - 2025 | సంపుటి : 3 | సంచిక : 35 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

## పాశమైలారం సిగాచీ ఫార్మా పరిశ్రమలో ఘోర ప్రమాదం

# 16 మంది మృతి

### గాయాలపాలైన 36 మంది కార్మికులు



- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- మృతుల గుర్తింపు క్లిష్టం
- రెస్క్యూ ఆపరేషన్ అర్ధరాత్రి వరకూ
- పలువురు శిథిలాల కింద చిక్కుకున్న అనుమానం
- మంత్రుల పర్యటన, బాధితుల పరామర్శ
- ప్రధాని, నేతల దిగ్భ్రాంతి
- హెయిర్ బ్లోయర్ పేలి, రియాక్టర్‌కు మంట అంటుకొని విపత్తు
- మృతుల్లో యాజమాన్య ప్రతినిధి కూడా
- వర్షం సహాయక చర్యలకు అడ్డంకి
- కుటుంబ సభ్యుల రోదనలు, ఆందోళన
- ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ
- ప్రభుత్వ సహాయం, ఎక్స్‌గ్రేషియా హామీ
- రాజకీయం చేయొద్దన్న మంత్రులు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- సీఎం రేవంత్‌రెడ్డి పరిశ్రమకు పర్యటన
- కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి, ప్రభుత్వానికి సూచనలు

సంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు)

ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరున్న పాశమైలారంలోని సిగాచి అనే ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. కంపెనీలోని రియాక్టర్ పేలిపోగా దాని తీవ్రతకు మూడంతస్తుల భవనాలు రెండు కుప్పకూలిపోయాయి. పరిశ్రమ పైకప్పు, రేకులు, ఇతర యంత్ర భాగాలు ఎగిరి వంద మీటర్ల దూరంలో పడ్డాయి. యంత్రాల భాగాలు చెల్లాచెదురయ్యాయి. భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఆ ప్రదేశమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఆ సమయంలో అక్కడ పని చేస్తున్న 100 మందికి పైగా కార్మికులు, ఉద్యోగులు పేలుడు ధాటికి చెల్లాచెదురుగా పడిపోయారు. శరీరాలు ఛిద్రమైపోయాయి. 10 మంది అక్కడికక్కడే సజీవ దహనం కాగా ఇద్దరు ఆస్పత్రుల్లో మృతి చెందినట్లు తెలుస్తోంది. మొత్తం 16 మంది మరణించినట్లు అనధికారిక సమాచారంకాగా, మంత్రులు దామోదర, వివేక్ మాత్రం 12 మంది మరణించినట్లు ప్రకటించారు. మృతదేహాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. సుమారు 36 మంది గాయపడ్డారు. 20 మందికి పైగా కార్మికులకు 80 శాతానికి పైగా కాలిన గాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను సమీపంలో ఉన్న పటాన్‌చెరు, చందానగర్, మదీనాగూడ, మియాపూర్‌లలోని పలు ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. భవనాల శిథిలాల కింద మరింత మంది కార్మికులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..





## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- పాశమైలారం ఘటనపై ప్రభుత్వ కమిటీ
- సంగారెడ్డిలో రసాయన పరిశ్రమలో ఘోర ప్రమాదం
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. రియాక్టర్ పేలుడు కారణంగా ఈ ప్రమాదం సంభవించగా, 12మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడినట్టు సమాచారం.
ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మిగతా 2లో..



## సిగాచి ఫార్మా ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

సంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు)

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతులకు తన సంతాపం ప్రకటించారు.

మిగతా 2లో..

## మృతులకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

- పమాదం జరిగి 5 గంటలు గడుస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది
- వివరాలు తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నరు
- మాజీ మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు)

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఇతర నాయకులతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడి.. అక్కడ అందిస్తున్న సహాయక చర్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఘటన జరిగి ఐదు గంటలు గడుస్తున్నా సహాయక చర్యలు అందించడంలో, కుటుంబ సభ్యులకు వివరాలు తెలుపడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మిగతా 2లో..




## కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్

- కాంగ్రెస్ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురం
- ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పాఅని వాక్య
- శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండిరచారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు.

మిగతా 2లో..

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బీజేపీ బీసీ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్న మంత్రి పొన్నం
- అధ్యక్ష పదవికి బీసీ నేతను అడ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణ
- రాజా సింగ్ రాజీనామాతో బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు
- బీజేపీ ఒక ఫ్యూడల్ పార్టీ అని పొన్నం ఘాటు వ్యాఖ్యలు

2లో..





## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

- బీజేపీ సభ్యత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం
- తన అనుచరులను బెదిరించారని తీవ్ర ఆరోపణ

4లో..

## మహాకూటమితో పొత్తుకు సిద్ధం

- బీజేపీని ఓడిరచడమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- బీహార్ ఓటర్ల జాబితాపై తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న



ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని ఓడిరచడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాకూటమితో పొత్తు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడిరచారు. బీహార్ రాష్ట్ర ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ నేతృత్వంలో ఎన్నికల ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఒవైసీ తెలిపారు. బీజేపీ, ఎన్డీఏలను కట్టడి చేసేందుకు మహాకూటమితో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి క్రియాశీల కార్యకర్తల బలం అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు.

మిగతా 4లో..

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

# పాశమైలారం సిగాచీ ఫార్మా పరిశ్రమలో ఘోర ప్రమాదం

# 16 మంది మృతి



(మొదటి పేజీ తరువాయి)

దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.

పరిశ్రమ ఆవరణలో భీతావహ వాతావరణం నెలకొంది. ఘటనా స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర అధికారులు సందర్శించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

ఘోర దుర్ఘటనపై ప్రధాని మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తదితర ప్రముఖులు ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.

**బ్లోయర్ పేలి.. రియాక్టర్‌కు అంటుకుని..**

మందుల తయారీకి సంబంధించిన ఈ పరిశ్రమలో కన్సిస్టెన్స్ మైక్రోస్టెల్లయిన్ సెల్యులర్ పౌడర్‌ను ఉ త్పత్తి చేస్తారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఉదయం 9.10 గంటల ప్రాంతంలో మొత్తం 111 మంది కార్మికులు, ఉద్యోగులు విధుల్లో ఉన్నారు.

అంతా పనిలో నిమగ్నమై ఉండగా తొలుత హెయిర్ బ్లోయర్ పేలింది. దీంతో ఎగసిన మంటలు సమీపంలో ఉన్న రియాక్టర్‌కు అంటుకోవడంతో చెవులు చిల్లులు పడిపోయేంత శబ్దంతో భారీ పేలుడు సంభవించింది. భూమి కంపించినట్టు అయ్యింది. కొందరు కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.

**మృతుల్లో యాజమాన్య ప్రతినిధి?**

మృతులు, గాయపడిన వారిలో ఎక్కువగా ఒడిశా, బిహార్, యూపీ వాళ్లే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. మరణించిన వారిలో ఫ్యాక్టరీ యాజమాన్యానికి చెందిన గోవన్ అనే వ్యక్తి కూడా ఉన్నారని అధికారవర్గాలు వెల్లడించాయి. ఆయన ఫ్యాక్టరీలోకి వచ్చిన కొద్ది సేపటికే ఈ పేలుడు సంభవించిందని తెలిపాయి.

**అర్ధరాత్రి వరకు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్**

సిగాచి పరిశ్రమ భవనాల శిథిలాల కింద కార్మికులు చిక్కుకుపోయి ఉంటారనే అంచనాతో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.

భారీ కట్టర్లు, క్రేన్‌లు, హిటాచీలతో శిథిలాల తొలగింపును చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షం సహాయక చర్యలకు కొంత అంతరాయం కలిగించింది. అయితే రెస్క్యూ ఆపరేషన్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంగళవారం కూడా శిథిలాల తొలగింపు చర్యలు కొనసాగనున్నాయి.

**మిన్నంటిన రోదనలు.. ఆందోళన**

కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. విధులకు హాజరై ఆచూకీ లేకుండా పోయిన వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ వారి ఆచూకీ అధికారులను ఆరా తీశారు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆందోళనకు దిగారు. పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది.

మంత్రి దామోదర రాజనర్సింహ నాలుగు గంటల పాటు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌కు పలు సూచనలిచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని పరిశ్రమల శాఖ ఫైర్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు.

ఎయిర్ ఫైర్ సిస్టమ్‌లో ప్రెషర్ వల్లే సిగాచీ పరిశ్రమలో ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ స్పష్టం చేశారు. ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారులు దీనిపై విచారణ ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం తరఫున మెరుగైన ఎక్స్‌గ్రేషియా అందించేందుకు కృషి చేస్తామన్నారు.

**రాజకీయం చేయొద్దు: మంత్రులు**

పేలుడు ఘటనలో గాయపడిన వారిలో హేమ సుందర్, ధర్మరాజ్ ప్రసాద్, రాజేష్ కుమార్ చౌదరి, కమలేష్ ముఖియా, చందన్‌కుమార్ నాయక్, నగ్నజిత్, అభిషేక్ కుమార్, అజిత్ తివారి, సంజయ్‌కుమార్, యశ్వంత్ కుమార్, ధన్‌వీర్ కుమార్, సంజయ్ ముఖియా, రాజశేఖర్‌రెడ్డి, దేవనంద్, గణేష్ కుమార్, సంజయ్‌కుమార్ యాదవ్, నీలాంబర్ బట్రా, సమీర్, అమర్జిత్, అర్జున్‌కుమార్, అజీమ్ అన్సారీలను మియాపూర్ మదీనాగూడలోని ప్రణామ్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

ఇక్కడ చికిత్స పొందుతూ అభిషేక్ కుమార్, అజిత్ తివారి మృతి చెందారు. ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఆస్పత్రిలో ఉన్నవారిని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి సందర్శించారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దీనిపై ఎవరూ ఎలాంటి రాజకీయం చేయవద్దని కోరారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.

**సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం..**

సిగాచీ పరిశ్రమలో ప్రమాదం నేపథ్యంలో బాధిత కుటుంబాలకు సహాయం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. తక్షణ సహాయం కోసం సంబంధిత వ్యక్తులు 08455-276155 నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**నేడు సీఎం సందర్శన**

సిగాచి పరిశ్రమను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం 10 గంటలకు సందర్శించనున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించనున్నారు. అక్కడి కార్మికులతో మాట్లాడనున్నారు. సహాయక చర్యలను కూడా పరిశీలిస్తారు.

**కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: కేసీఆర్**

సిగాచి పరిశ్రమ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి కారణాలపై విచారణ జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని, చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

ఇలావుండగా పాశమైలారం పరిశ్రమలో రియాక్టర్ పేలుడు అత్యంత విషాదకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పలువురు కార్మికులు చనిపోయారన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని అన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి



(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు అగ్నిమాపక శాఖ, పోలీస్ విభాగం, ఇతర సహాయక బృందాలు సమిష్టిగా చర్యలు తీసుకుంటున్నాయి. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతను అగ్రగామిగా పరిగణించాలని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రమాదానికి దారితీసిన కారణాలను పరిశీలించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించే చర్యలపై సిఫార్సులు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో విపత్తు నిర్వహణ, కార్మిక, ఆరోగ్య, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు.

ఈ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామితో సమీక్షిస్తున్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

మంగళవారం ఉదయం పది గంటలకు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించనున్న ముఖ్యమంత్రి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కూడా పరామర్శించనున్నారు.



## మృతులకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

భారీ పేలుడు జరిగి 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. ప్రమాదం జరిగిన సమయంలో ఫార్మా కంపెనీలో మొత్తం 140 మంది పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది. 8 మంది మృతి చెందగా, దాదాపు 26 మందిని పలు ఆసుపత్రులకు తరలించారు. మిగతావారి పరిస్థితి తెలియరావడం లేదు. ఎంతమంది బయటికి రాగలిగారు అనేది అర్థం కాని పరిస్థితి. కుటుంబసభ్యులు వచ్చి ఆందోళన చెందుతున్నారు. తమవారి జాడ చెప్పాలని అధికారులను వేడుకుంటున్నారు. కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపే ప్రయత్నం చేయాలని కలెక్టర్, ఎస్పీ గారిని కలిసి చెప్పాను.' అని అన్నారు. 'ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పని చేస్తున్నారు. వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగి 5 గంటలు గడుస్తున్నా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కంట్రోల్ రూమ్ పెట్టాలని, కామన్ ఫోన్ నెంబర్ పెట్టాలని అధికారులకు సూచించాను. ప్రమాదం జరిగి 5 గంటలు అవుతున్నది. ఏం చేస్తున్నరు? వివరాలు తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నరు? ప్రమాదంలో చిక్కుకున్న వారి జాడ వెతికేందుకు ఎన్డీఆర్ఎఫ్ అద్భుతంగా పని చేస్తున్నది. కానీ ఇరెస్పాన్సిబుల్‌గా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పని చేస్తున్నది. ప్రత్యేక అధికారులను పెట్టుకోండి, అటెండెన్స్ లిస్ట్ పెట్టుకోండి.' అని మాజీ మంత్రి అధికారులకు సూచించారు.



## సిగాచి ఫార్మా ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

మృతుల సంఖ్య ఇంకా పెరగనున్నదనే వార్తలు వినపడుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రమాదానికి కారణాలపై విచారణ జరిపించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వలైద్య చికిత్స అందించాలన్నారు. చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేక వైఖరిని స్పష్టంగా బయటపెట్టుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ, ఆ పార్టీని ఒక ఫ్యూడల్ పార్టీగా అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన తన 'ఎక్స్' ఖాతా ద్వారా బీజేపీపై విమర్శలు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే, ఆయనను నిరంకుశంగా అడ్డుకున్నారని పొన్నం ఆరోపించారు. నామినేషన్‌కు మద్దతు తెలిపిన వారిని సైతం భయభ్రాంతులకు గురిచేయడం బీజేపీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు, ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ, బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వడానికి బీజేపీకి మనసొప్పలేదు. గతంలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, కనీసం శాసనసభాపక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదు'' అని పొన్నం విమర్శించారు. బీజేపీలో బీసీలకు ఎప్పటికీ న్యాయం జరగదని, ఆ పార్టీ నేతలే ఈ విషయంపై వాపోతున్నారని, దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు.



`రాజా సింగ్ రాజీనామాతో రాజుకున్న వివాదం

సోమవారం జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే రాజా సింగ్ తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అయితే, తన అనుచరులను బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆయన పార్టీకి తన రాజీనామాను ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఆ పార్టీలోని కొందరు పెద్దలకే ఇష్టం లేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి అయితే, పీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేతకు అవకాశం కల్పించామని గుర్తుచేశారు. "మేము కుల గణన చేపట్టి, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశాం. కానీ బీజేపీ మాత్రం బీసీల గొంతు కోస్తోంది'' అని ఆయన విమర్శించారు. గతంలో బీసీ నేత బండి సంజయ్‌ను కీలకమైన ఎన్నికల సమయంలో అధ్యక్ష పదవి నుంచి తొలగించిన విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల పక్షాన నిలుస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ఫైర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్



మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఈరోజు (సోమవారం) కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.





# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు

- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలోగుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ & డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్ద వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.
అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అదేవిధంగా అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీల పేరుతో పలువురు చిట్ వ్యాపారులు బాధితులను మోసం చేస్తున్నారని అనేక ఫిర్యాదు వస్తున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. నేరాలు నియంత్రణ, చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.
శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరీని ఉపేక్షించవద్దన్నారు. నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రిళ్లు గస్తీళ్లు పెంచి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.
టెక్నాలజీని ఉపయోగించి కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. పోలీస్ట్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు.
డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్)కుమారస్వామి, విజయాబాబు, ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, రఘు,రవి, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తా

- జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘము ఇంచార్జి పల్లె పాగా లక్ష్మణ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

బి ఎస్ పి పార్టీ అనుబంధం సంఘము అయిన బి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లోని ఈనెల 26న ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కర్ణాకర్ బహుజన , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రాము వనపర్తి జిల్లా(బి ఎస్ ఎఫ్ ఐ )బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘము ఇంచార్జిగా పల్లె పాగా లక్ష్మణ్ నియమించిడం జరిగింది. ఈ సమావేశం లో లక్ష్మణ్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధి కోసం సమాజం మార్పు కోసం పని చేస్తానని నా పై నమ్మకం ఉంచి నాకు జిల్లా కమిటీ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.







# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- కుంగిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి వారి అసమర్ధ పాలనకు నిదర్శనాలు
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాధపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం

- మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవారం నాడు సంభవించిన భారీ అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటంతో పాటు, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.





# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు. ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు.
సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అవమానిస్తే చట్టపరంగా శిక్షలు తప్పవు

- పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో దళితుల చేత కొబ్బరికాయలు కొట్టించి సమానత్వానికి నిదర్శనంగా నిలిచారు తహసిల్దార్ సరస్వతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - భారత రాజ్యాంగం అందరికీ సమానహక్కులు కల్పిస్తుందని, ఎవరైనా కులాల పేరిట అవమానపరిస్తే లేదా ఆలయ ప్రవేశం నిషేధిస్తే, వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో, సమానంగా జీవించాల్సిన అవసరం ఉందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శోభారాణి, మాజీ ఉపసర్పంచ్ జి.సుదర్శన్ రెడ్డి, గ్రామ ప్రముఖులు కొండన్న, అలివేలమ్మతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. తహసిల్దార్ వ్యవహార శైలికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సమానత్వ సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# మహాకూటమితో పొత్తుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కూడా ఎన్డీఏను నిలువరించడానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే, పొత్తుల విషయంలో మహాకూటమి పార్టీలు ముందుకు రాని పక్షంలో తమ ప్రణాళిక భిన్నంగా ఉంటుందని ఒవైసీ తేల్చిచెప్పారు. పొత్తులు కుదరకపోతే, బీహార్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బీహార్‌లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో చేపడుతున్న ఓటర్ల జాబితా



సవరణ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిబంధనల వల్ల వేలాది మంది నిరుపేదలు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా సీమాంచల్ వంటి ప్రాంతాల్లో వరదల కారణంగా సర్వం కోల్పోయి అనేక కుటుంబాలు వలస వెళ్తుంటాయని అన్నారు. అలాంటి నిరుపేదలను ఓటరుగా నమోదు కావడానికి బర్త్ సర్టిఫికెట్, నివాస ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రుల నివాస పత్రాలు కూడా చూపాలని అడగడం సరికాదని ఆయన అన్నారు. ఈ కఠిన నిబంధనల వల్ల పేదలు తమ ఓటు హక్కుకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి



గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ''తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నికల పేరుతో నాటకాలు ఆడుతున్నారు'' అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్ గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గత కొంతకాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నేతల వైఖరిపై అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. పలు సందర్భాల్లో ఆయన నాయకత్వంపై పరోక్షంగా విమర్శలు చేశారు. తాజా పరిణామంతో తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడినట్లయింది.



# జలపాతంపైన నీటిలో జారిపడిన మహిళలు

**పాట్నా:** జలపాతంపైన ఉన్న రాళ్లపై ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. దీంతో ఆ మహిళలు అక్కడ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. ముగ్గురు జారి నీటిలో పడ్డారు. జలపాతం వైపు కొట్టుకుపోతున్న వారిని అక్కడున్న వారు కాపాడారు. బీహార్‌లోని గయా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లంగురియా జలపాతం అందాలు ఆస్వాదించేందుకు ఆదివారం కొంత మంది సందర్శకులు అక్కడకు వచ్చారు. కాగా, జలపాతంపైన ఉన్న రాళ్లపైకి ఆరుగురు మహిళలు చేరుకున్నారు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఇంతలో ఉన్నట్టుండి కొండ ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. గమనించిన ఒక మహిళ వెంటనే బండరాయిని దాటి గట్టుకు చేరుకున్నది. మరో ముగ్గురు మహిళలు కూడా ఆమె మాదిరిగానే బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అయితే రాళ్లు దాటే క్రమంలో పట్టుతప్పి నీటిలో పడ్డారు. మరోవైపు ముగ్గురు మహిళలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా అక్కడున్న వారు వెంటనే స్పందించి వారిని కాపాడారు. ఐదో మహిళను అవతల గట్టు నుంచి రక్షించారు. జలపాతంపైన నీటి ప్రవాహంలో చిక్కుకున్న ఆరో మహిళను కూడా కొంతసేపటి తర్వాత స్థానికులు కాపాడారు. కాగా, జలపాతం అంచువైపు కొట్టుకుపోతున్న ఆ మహిళలను స్థానికులు తక్షణం రక్షించడంతో అదృష్టవశాత్తు వారు ప్రాణాలతో బయటపడ్డారు. లంగురియా జలపాతం వద్ద ఇంత భారీ నీటి ప్రవాహాన్ని చూడటం ఇదే మొదటిసారి అని స్థానికులు తెలిపారు.

# కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

- **నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే**
- **త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు**
- **త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులంటూ సంకేతాలు**
- **సుర్జేవాలా బెంగళూరు పర్యటనతో ఊపందుకున్న ఊహాగానాలు**



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన ఖండిరచకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, ''అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా? అని అడగగా, అది అధిష్టానం పరిధిలోని అంశం. అధిష్టానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్టానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు'' అని ఖర్గే వ్యాఖ్యానించారు.

మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, ''వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు'' అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు. 2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య 'రొటేషనల్ సీఎం' ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.



## విమానాశ్రయాలకు ఆగని బాంబు బెదిరింపులు

దేశంలో బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా మూడు విమానాశ్రయాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ఆగ్రా, కర్ణాటకలోని హుబ్బళ్లి , మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ ఎయిర్‌పోర్ట్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమెయిల్స్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ బెదిరింపులపై ఆయా ఎయిర్‌పోర్ట్స్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్స్ ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. అవి బూటకపు బెదిరింపులుగా అధికారులు తేల్చారు. ఈ మేరకు ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈమెయిల్ ఐడీ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఆయిల్ ట్యాంకర్ నౌకకు ప్రమాదం

- **14 మంది భారతీయులను కాపాడిన నేవీ**
- **సహాయం కోసం రంగంలోకి దిగిన భారత నౌకాదళ నౌక ఐఎన్ఎస్ తబార్**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ అగ్నిప్రమాదానికి గురైన ఒక ఆయిల్ ట్యాంకర్‌కు భారత నౌకాదళం అండగా నిలిచింది. ప్రమాదంలో చిక్కుకున్న 14 మంది భారతీయ సిబ్బందిని రక్షించేందుకు వేగంగా స్పందించి, సహాయక చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో ఉన్న ఐఎన్ఎస్ తబార్ నౌక, అత్యవసర సందేశం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. వివరాల్లోకి వెళ్తే, పలావు దేశానికి చెందిన 'ఎంటీ యీ చెంగ్ 6' అనే ఆయిల్ ట్యాంకర్, భారత్‌లోని కాండ్లా పోర్టు నుంచి ఒమన్‌లోని షినాస్‌కు బయలుదేరింది. ఈ నౌక గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ప్రయాణిస్తుండగా నిన్న దాని ఇంజిన్ రూమ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా నౌకలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ట్యాంకర్ సముద్రంలో నిస్సహాయ స్థితిలో ఆగిపోయింది. ఆ సమయంలో ట్యాంకర్‌లో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ట్యాంకర్ సిబ్బంది అత్యవసర సహాయం కోసం సందేశాలు పంపారు. అదే సమయంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మిషన్‌లో ఉన్న భారత నౌకాదళానికి చెందిన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తబార్‌కు ఈ సమాచారం అందింది. ప్రమాద తీవ్రతను గ్రహించిన ఐఎన్ఎస్ తబార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ ట్యాంకర్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఘటనపై భారత నౌకాదళం అధికారికంగా స్పందించింది. ''గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో



విధుల్లో ఉన్న మా ఐఎన్ఎస్ తబార్ నౌక నిన్న ఎంటీ యీ చెంగ్ 6 నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి స్పందించింది'' అని నేవీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ నుంచి ఒమన్ వెళ్తున్న ఈ నౌకలో 14 మంది భారత సిబ్బంది ఉన్నారని, ఇంజిన్ రూమ్‌లో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగిందని వివరించింది. ఐఎన్ఎస్ తబార్ నౌక సకాలంలో స్పందించి, ట్యాంకర్‌లోని సిబ్బందికి అవసరమైన సహాయాన్ని అందించిందని వెల్లడిరచింది.

## సిగాచి కెమికల్స్‌లో పేలుడు ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

- **మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన**



సంగారెడ్డి జిల్లా ఇండస్ట్రియల్ పార్కులోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో పేలుడు ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మద్యం తాగితే రోజంతా స్తంభానికి కట్టేయడమే

**చెన్నై: నాగపట్టినం జిల్లాలో జాలర్లు అధికంగా నివసించే ఓ కుగ్రామంలో మద్యం తాగి వచ్చే వారిని రోజంతా ఆలయ స్తంభానికి కట్టివేయడం, మహిళలను ఎగతాళి చేసే వారికి గుండు కొట్టించడం వంటి తీర్మానాలను గ్రామసభలో ఆమోదించి, అమ లు చేస్తున్నారు. గ్రామసభలో చేసిన తీర్మానాలను అందరికీ తెలిసేలా బ్యానర్లు కూడా కట్టారు. నాగపట్టినం జిల్లా వేదారణ్యం సమీపం పంచనాతికులం నడుచేది పంచాయతీ పరిధిలోని సిరుతలైకాడులో సుమారు 2,000 మంది నివసిస్తున్నారు. వీరికి చేపల వృత్తి ప్రధానమైనది. కొంతకాలంగా గ్రామానికి చెందిన యువకులు మద్యానికి బానిసలు మారడం ఆందోళనకు గురిచేసింది. ఆ సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు నిర్ణయించారు. గ్రామ పెద్ద నామకోటి నేతృత్వంలో శనివారం గ్రామస్తులు సమావేశమయ్యారు. మద్యం తాగి గ్రామంలో ప్రవేశించి ఘర్షణలకు పాల్పడే వారిని మారియమ్మన్ ఆలయ స్తంభానికి రోజంతా కట్టిపడేయాలని, వారి వాహనాలు స్వాధీనం చేసుకోవాలని మొదటి తీర్మానం చేశారు. ఇక మహిళలను ఎగతాళి చేయడం, ప్రేమ పేరుతో యువతుల వెంటపడడం తదితర ఘటనలకు పాల్పడే వారిని గుర్తించి ఆలయం ముందు గుండు గీయించాలని రెండో తీర్మానం చేశారు. ఈ తీర్మానాలు అందరూ తెలుసుకునేలా గ్రామంలోని పలు ప్రాంతాల్లో బ్యానర్లు ఏర్పాటుచేశారు.**

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు!

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ప్రతిష్టంభనకు తెరపడిరది. ఇరు దేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం ఖరారైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన గడువుకు ఒక్కరోజు ముందే, అంటే జులై 8న దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడిరచాయి. ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం కొంతకాలంగా వాషింగ్టన్‌లో చర్చలు జరుపుతోంది. ఇరు పక్షాలు అన్ని షరతులకు అంగీకరించడంతో చర్చలు ఫలప్రదమయ్యాయని తెలుస్తోంది. ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన గడువు జులై 9తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యం సంతరించుకుంది. గడువును పొడిగించే అవకాశం లేదని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేయడంతో, ఒప్పందం కుదరడం భారత్‌కు పెద్ద ఊరటనిచ్చినట్లయింది. భారత దిగుమతులపై విధించిన 26 శాతం అదనపు సుంకాలను అమెరికా జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ అదనపు సుంకాల నుంచి పూర్తి మినహాయింపు పొందాలని భారత్ బలంగా వాదిస్తోంది. ఈ తాత్కాలిక ఒప్పందంలో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా కొన్ని కీలక డిమాండ్లను భారత్ ముందు ఉంచింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), వైన్లు, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాలు, పాల ఉత్పత్తులతో పాటు యాపిల్స్, నట్స్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించాలని కోరుతోంది. ముఖ్యంగా పాడి పరిశ్రమ విషయంలో రాయితీలు ఇవ్వడం భారత్‌కు సవాలుగా మారింది. ఇప్పటివరకు ఏ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోనూ భారత్ ఈ రంగాన్ని తెరవలేదు.



మరోవైపు, భారత్ కూడా తమకు ప్రయోజనం కలిగించే అంశాలపై పట్టుబట్టింది. ముఖ్యంగా దేశంలో అధిక ఉపాధి కల్పించే టెక్స్‌టైల్స్, వజ్రాభరణాలు, రెడీమేడ్ దుస్తులు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటి వంటి ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో సుంకాల రాయితీలు కల్పించాలని కోరుతోంది.

# కనీస అవసరాలకు నోచని ఆసుపత్రులు

కొన్నిచోట్ల భవనాలు నిర్మించిన ప్రారంభం కానీ ఆసుపత్రులు, ఆసుపత్రులను ప్రారంభించినా సిబ్బంది లేమి, సిబ్బంది ఉన్నచోట యంత్ర పరికరాల లోటు, అనేక చోట్ల వైద్యాధికారులు వైద్యులు సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహం కరువైన పరిస్థితులు, కనీస అవసరాలు మందులు ఇతర సౌకర్యాల కొరత వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు అంటే ప్రజల్లో చిన్న చూపు. ఇన్నిటికి కారణం అవుతున్నటువంటి ప్రభుత్వ పాలసీ లో మార్పు రావాల్సిన అవసరం ఉంది .అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో విద్యా వైద్య రంగాలు అభివృద్ధి చెందితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడడంతో పాటు అసమానతలు అంతరాలు లేని వ్యవస్థను ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అయినటువంటి భారతదేశంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలో వ్యవస్థలు కొనసాగడం సహజమే కానీ వైద్య ఆరోగ్య, విద్యా శాఖలు మాత్రం పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యం లోనే కొనసాగినట్లయితే సమాజంలో జ్ఞానాన్ని పెంపొందించడానికి ఆరోగ్య భద్రతను ఉచితంగా నాణ్యమైన స్థాయిలో అందించడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి అవకాశం ఉంటుందని రాజ్యాంగం నిర్మాతలు ఆశించి శాసించినారు కూడా. కానీ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ రెండు రంగాలను ముఖ్యంగా వైద్య రంగాన్ని ప్రభుత్వం తన సామాజిక బాధ్యతగా గుర్తించడానికి ముందుకు రాకపోవడాన్ని మనం నిరంతరం గమనించవచ్చు.దానికి ప్రత్యక్షమైనటువంటి సాక్ష్యాలు ప్రభుత్వాలే మద్దతిస్తూ పెంచి పెద్ద చేస్తున్నటువంటి ప్రైవేటు ఆసుపత్రులు అని చెప్పక తప్పదు .వైద్యాన్ని విద్యను ఉచితంగా అందివ్వడానికి ఏ రాజకీయ పార్టీ కూడా రాజ్యాంగం ప్రకారంగా హామీ ఇవ్వలేదు కనీసమైన ప్రకటన కూడా చేయలేదు ఇప్పటివరకు. అందుకే ప్రభుత్వ రంగంలో అవి నామమాత్రంగానే మిగిలిపోతూ ఉంటే అరకొ ర బడ్జెట్ కారణంగా కనీస సౌకర్యాలు కూడా అందించలేకపోవడంతో ప్రజలు ప్రైవేటు వైద్యశాలల మీద ఆధారపడక తప్పడం లేదు.తద్వారా వాళ్ళ ఆదాయంలో అగ్ర భాగం వైద్య అవసరాలకే ఖర్చు చేయడం వలన కొనుగోలు శక్తి తగ్గి పేదరికంలోకి జారుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వాళ్ళ తో పాటు పట్టణ ప్రాంతాలలో చిరు ఉద్యోగులు ఇతర కార్మికులు పేద వర్గాలు అంతా కూడా వైద్య అవసరాలకు ప్రైవేటు ఆసుపత్రుల మీద ఆధారపడిన కారణంగా అప్పుల పాలయ్యి ఎంతోమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సందర్భాలను పాలకులు ఎప్పుడైనా గమనించారా?




ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉంటే ప్రజలు ముఖ్యంగా పేదవర్గాలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఎందుకు వెళ్తారు? అరకొర సౌకర్యాలతో కునారిల్లిపోతున్న ప్రభుత్వ వైద్య రంగాన్ని పాలకులు మరింత నీరుగార్చే ప్రయత్నం చేయడం వలన కనీస మైనటువంటి మందులు సౌకర్యాలు పరీక్షలు లేకపోవడం రిపోర్టులను ఇవ్వడానికి కూడా పేపరు అందుబాటులో లేనటువంటి దయనీయ పరిస్థితులు ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు .ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సిబ్బంది సూపరిండెంట్ల స్థాయిలో మరిన్ని సేవలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్న వాళ్లు కూడా అనేక ఆసుపత్రిలో మనకు దర్శనమిస్తారు. అలాంటివాళ్లు నిధుల కొరతను అధిగమించడానికి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకపోవడంతో నిరాశకు గురై ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి నెట్టివేయబడుతున్నారు. ఈసీజీ, ఎక్రేలు, స్కానింగ్, ఎంఆర్ఐ, సిటీ స్కాన్, దంతాలకు సంబంధించినటువంటి స్కానింగ్ తో పాటు వివిధ అవయవాలను పరీక్షించే అనేక పరీక్షలకు సంబంధించినటువంటి సౌకర్యాలు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడం జిల్లా ఆసుపత్రి లోపల కూడా ఈ రకమైన కనీస సౌకర్యాలకు నోచుకోని పరిస్థితులలో ఇష్టారాజ్యంగా వెలుస్తున్నటువంటి ప్రైవేటు ఆసుపత్రులు నిత్య కళ్యాణం పచ్చ తోరణం లాగా వర్ధిల్లుతూ ఉంటే దానికి బాధ్యులు పాలకులు కాదా? ప్రభుత్వాలు తమ బడ్జెట్లో వైద్య రంగానికి కేటాయిస్తున్న నిధులను ఒక్కసారి పరీక్షించుకుంటే వారికి అర్థమయిపోతుంది ఇప్పటికీ అనేక విభాగాలలో పనిచేస్తున్నటువంటి వాళ్ళు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో 13,000, 17000 మొక్కుబడి వేతనముతో బతుకుతున్నారంటే వాళ్ళు ఏ రకంగా సర్వీసు చేయగలరు అర్థం చేసుకోవాలి. రాత్రి పగలనకా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం కోసం పనిచేసేటువంటి వైద్య సిబ్బందికి వేతనాలు సరిపోయే స్థాయిలో ఇచ్చి పని తీసుకుంటే అర్థం ఉంటుంది కానీ ఏక మొత్తం వేతనంతో నిర్బంధంగా పనిచేయించుకోవడం అంటే ప్రభుత్వ రంగంలో వెట్టి చాకిరిని ప్రోత్సహించడమే కదా? ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు శాసన మండలి సభ్యులు ఇతరులు పొందుతున్నటువంటి ప్రభుత్వ సౌకర్యాలను గనుక గమనిస్తే ఊహకు కూడా అందనటువంటి స్థాయిలో అనుభవిస్తున్నారని మనకు తెలుస్తున్నది. మరి క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి మాత్రం అరకొర వేతనాలు ఇచ్చి చాకిరీ చేయించుకుంటామంటే అది ఎలా కుదురుతుంది? నాణ్యమైనటువంటి మందులు లేని పరిస్థితిలో రోగాలను నయం చేయడానికి అప్పుడప్పుడు సిబ్బంది బయటి మందుల షాపులకు రెఫర్ చేయవలసిన అవసరం కూడా ఉంటుంది అంటే డబ్బులు లేకనే ప్రభుత్వ దవాఖానకు వచ్చినప్పుడు ప్రైవేటుగా మందులు కొనుక్కోవాలంటే కష్టమే కదా! అలాంటి దుస్థితి రాకుండా చూడాలంటే ఆయా ఆసుపత్రి యొక్క స్థాయిని బట్టి అక్కడ ఉండాల్సినటువంటి మందులు సౌకర్యాలు సిబ్బంది, యంత్ర పరికరాలను ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ముందుకు పోవాల్సిన అవసరం చాలా ఉన్నది. భవనాల నిర్మాణానికి ముందుకు వచ్చినంత స్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. అంటే భవన నిర్మాణాల ద్వారా లబ్ధి పొందడానికి అని కొందరు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆ విమర్శలను తిప్పి కొట్టాలంటే భవనాల నిర్మాణంతో పాటు సౌకర్యాల కల్పనలో కూడా ప్రభుత్వాలు ముందు వరుసలో ఉండాల్సినటువంటి అవసరం ఉంది. అంతెందుకు విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రజల కనీస అవసరాలను తీర్చగలిగితే మిగతా ఏ అవసరాలను తీర్చడానికి హామీ ఇవ్వవలసినటువంటి అవసరం లేదు. స్వతంత్రంగా సాధించుకున్నటువంటి వృత్తి ఉపాధి ద్వారా ఆదాయాలను సమకూర్చుకొని ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రజలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు కానీ ప్రజల ఆత్మగౌరవాన్ని వంచించే క్రమంలో ప్రభుత్వాల మీద ఆధారపడే విధంగా వాగ్దానాలు హామీలతో వారిని వంచించి బానిసలుగా చేస్తున్నటువంటి పాలసీ వలన ప్రజలు స్వతంత్రంగా బతకలేకపోతున్నారు పాలకులను ప్రశ్నించలేకపోవడానికి కూడా అదే కారణం. అయినా ఇప్పటికీ అక్కడక్కడ వస్తున్నటువంటి మార్పులు చైతన్యం రాజ్యాంగపరంగా మాకు ఉన్న హక్కులు మాకు కావాలి అని చేస్తున్న డిమాండ్ రాబోయే కాలం లోపల ప్రభుత్వాలను ఇరుకున పెడుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. పాలకులు ఏ రకమైనటువంటి రాజ భోగాలను అనుభవిస్తున్నారో ప్రజలకు తెలిసిన రోజున ఈ దేశ సంపదలో మా వాటా ఏమైంది? అని ప్రజలు ప్రశ్నించిన నాడు పాలకులు పరేషాను కాక తప్పదు. అంటే ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధుల యొక్క వేతన జీతభత్యాలు ఇతర సౌకర్యాలు బందోబస్తు ఖర్చులు ఆడంబర విలాసాలను గనుక ఒక్కసారి పరిశీలిస్తే నిజంగా ప్రజలు ఆగ్రహానికి రాక మానరు. ఆ వివరాలతో మరొక వ్యాసంలో కలుసుకుందాం కానీ ప్రజల డిమాండ్ ను ప్రభుత్వాలు ఆలోచించాలి ప్రతి స్థాయిలో తమకు అవసరమైన చికిత్సను ఉచితంగా నాణ్యమైన స్థాయిలో పరీక్షలతో సహా తీర్చగలిగే వైద్యం ఈ రాష్ట్రంలో ఈ దేశంలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు, బడ్జెట్లో మరిన్ని నిధులు పెంచాలని ప్రశ్నించడానికి ఆరాటపడుతున్నారు. ప్రజల ఆరాటము, ఆకాంక్షలు, ఆశయాలు ప్రభుత్వాల మీద పెట్టుకున్నటువంటి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలది. అందులో అగ్ర భాగాన నిలపాల్సినటువంటి శాఖ వైద్య ఆరోగ్య శాఖ.

# రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండిరటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్థవంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమకారుడు. ప్రావెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి. పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పని చేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజక వర్గం నుండి నాలుగుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యారు. పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళ రెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించారు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రేసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని జరిమానా చెల్లించటంతో పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానాతో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించారు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రావెన్షియల్ పార్లమెంట్‌కు ఎన్నికైనారు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పిడతల రంగారెడ్డి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1952 1959 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించారు. పిడతల 1952వ సంవత్సరములో ఉమ్మడి మద్రాసు శాసనసభకు నేటి ప్రకాశం జిల్లా కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1955వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం మండి ఆంధ్ర శాసనసభకు శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో 1960వ సంవత్సరం జనవరి 11వ తేదీ నుండి 1962వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రణాళిక అభివృద్ధి, పంచాయతీరాజ్, సమాచార, ప్రచారం, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రణాళిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఆ శాఖను ఆయన నడిపించిన తీరు తెన్నులు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలను ఇనుమడిరప చేసాయి..ఒకప్పటి పాత్రికేయుడిగా, ప్రతిరోజూ ఒక ప్రెస్‌నోట్‌తో పాత్రికేయులకు బాగా పని కల్పించేవారు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో అనర్గళంగా మాట్లాడేవారు. 1968వ సంవత్సరములో స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు పోటీ లేకుండా ఎన్నికైన రంగారెడ్డి 15.07.1968 నుండి 13.03.1972 వరకు విధాన పరిషత్తు చైర్మన్ గా పనిచేశారు. ఆయన విధాన పరిషత్తు చైర్మన్ గా సభా కార్యక్రమాలను నడిపించిన తీరు, ఆవలంభించిన విధానాలు, అన్ని పక్షాల సభ్యుల మన్ననలు, ప్రశంసలను పొందాయి. 1970వ దశకపు చివర్లో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయినప్పుడు, ఇందిరా గాంధీకి ససేమిరా మద్దతును ఇవ్వకూడదని నిశ్చయించుకొని, పిడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా పార్టీలో చేరారు. 1972వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం నుండి ఐదవ శాసనసభకు ఎన్నికైన ఆయన, 19721974సంవత్సరాల మధ్య కాలంలో స్పీకరుగా పనిచేసి ఆ పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారు. జలగం వెంగళరావు మంత్రి వర్గంలో రంగారెడ్డి ఆర్థిక, వాణిజ్య పన్నులు గృహనిర్మాణం, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేసారు. ఆయన 1978వ సంవత్సరము ఆరవ శాసనసభకు, 1985వ సంవత్సరము ఎనిమిదవ శాసనసభకు గిద్దలూరు నియోజకవర్గం మండి ఎన్నికైనారు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసనసభా నియోజకవర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచిన రంగారెడ్డి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, మరణించే దాకా తెలుగుదేశం లోనే కొనసాగారు. 1985వ సంవత్సరములో ప్రోటెం స్పీకరుగా బాధ్యతలను నిర్వహించారు. శాసనసభకు మంత్రి మండలి సమిష్టి బాధ్యత వహించే పేరుతో ఒక మంత్రి తరపున వేరొక మంత్రి సమాధానాలు ఇవ్వడం, ముఖ్యమంత్రి పేరున వున్న సభా కార్యక్రమాన్ని ఇతర మంత్రులు నిర్వహించడం ఒక అలవాటుగా మారకూడదని అనివార్య కారణాల వల్లనో లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగానే ఆ విధంగా చేయాలని పేర్కొంటూ 1974 జనవరి 23వ తేదీన పిడతల రంగారెడ్డి స్పష్టంగా రూలింగు ఇచ్చి తమ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పారు. రంగారెడ్డి, 1969లో ట్రినిడాడ్, టుబాగో, 1971లో మాల్టాయ్ దేశాలలో జరిగిన కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సులలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ రష్యా మొదలైన దేశాలలో పర్యటించారు. విధాన పరిషత్తు చైర్మన్ గా, శాసనసభ స్పీకరుగా ఎంతోమందికి ఆదర్శ ప్రాయులైన పిడతల రంగారెడ్డి 1991 సంవత్సరము జూలై ఒకటవ తేదీన మరణించారు.

# వైద్యో నారాయనో హరిః

వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్ధత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ కుమ్మరించే సుగుణాలు లాంటి అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వైద్యులు మన ముందు కనిపిస్తున్న దైవ స్వరూపాలు. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు. పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా: బిధన్ చంద్ర రాయ్ లేదా డా : బి. సి. రాయ్ జన్మదినం (01 జూలై 1882), వర్ధంతి (01 జూలై 1962) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా 01 జూలై రోజున ''జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే)'' పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీసియన్‌గా వైద్య సేవలు అందించిన డా: బి సి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లు ప్రారంభం కావడం విశేషం. త్యాగ నిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2025 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా ''తెర వెనుక : వైద్యుల చేసే వారికి నయం చేయడం'' అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.



పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు. రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక/శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాధ్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు. పొడిగించబడిన పని గంటలు, భావోద్వేగ సమస్యలు, శారీరక అలసట, మానసిక ఒత్తిడి, పరిమిత వనరులు, చట్టబద్ధమైన సమస్యలు, విలువలతో కూడిన వృత్తి నిబద్ధతలు లాంటి సవాళ్ల నడుమ వైద్యవృత్తి ఒక చాలెంజిగ్ వృత్తిగా మారుతున్నది. రోజురోజుకు వృత్తిలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రాణాలను కాపాడాలనే ఏకైక లక్ష్యంతో తమ జీవితాలను ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అంకితం చేస్తున్న వైద్యులు సదా ప్రశంసనీయులు, అభినందనీయులు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సీఎంను కలిసి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పలు అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు సీఎం.



# ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్

**జులై 7 వరకు రిజిస్ట్రేషన్లు**

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 202526 విద్యా సంవత్సరానికి బీటెక్ సీట్ల భర్తీకి సంబంధించి ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తెలంగాణ ఈఏపీసెట్ 2025 పరీక్షలో ర్యాంకు పొందిన విద్యార్థులు ఈ కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు. మొత్తం 3 విడతల్లో ఈ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జులై 7 వరకు కొనసాగుతుంది. స్లాట్ బుకింగ్, పేమెంట్ ఆన్‌లైన్ విధానంలో చేయవల్సి ఉంటుంది. జులై 1 నుంచి 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 6 నుంచి 10 వరకు కాలేజీలను ఎంపిక చేసుకునే ఛాన్స్ ఉంటుంది. జూలై 10 ఫ్రీజింగ్ ఆప్షన్స్ ఇస్తారు. ఇక జులై 13న మాక్ సీట్ కేటాయింపు ఉంటుంది. జులై 14, 15 న కాలేజీల ఎంపికలు మార్పులు చేసుకునే అవకాశం ఉంటుంది. జులై 18న ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. జులై 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్ సైట్ లో రిపోర్ట్ చేయవల్సి ఉంటుంది.



# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

- ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు
- రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడిరచారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్ధిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడిరచారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టిసారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.







# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖది కీలక పాత్ర

- ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఈ ద్యూఆర్ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక అన్నారు. సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో శ్రీనివాస్ కుమార్ ను కార్యాలయ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమాచార శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు సమాచార శాఖ కార్యాలయంలో ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ తమ విధులను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించారని ఈ ద్యూఆర్ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక ప్రశంసించారు. ఉద్యోగ విరమణ మరొక కొత్త జీవితం అని అన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు వ్యక్తి గత జీవితాన్ని చాలా కోల్పోతామని, ఉద్యోగం విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. అనంతరం శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేక కమిషనర్ పరిచయం చేసుకున్నారు. సమాచారశాఖ ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తన 38 ఏండ్ల ఉద్యోగ జీవితం సంతృప్తిగా సాగిందన్నారు. అనేక పురస్కారాలు లభించాయన్నారు. చిత్తశుద్ధితో పని చేయడం వలన సమాచార శాఖ కు తాను చేసిన సేవల కంటే పొందినదే ఎక్కువ అని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, సంయుక్త సంచాలకులు కె.వెంకట రమణ, వెంకటేశ్వరావు, ఉప సంచాలకులు మధుసూధన్, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డుకు నిధులేవి ?

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనటం హాస్యాస్పదం
- సీపీఐ (ఎం) ఎద్దేవా

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
అమిత్‌షా వచ్చి నిజామాబాదులో పసుపు బోర్డు కార్యాలయాన్ని ఎంఎల్ఏ ఆఫీసులో ప్రారంభించడం తప్ప, బోర్డు పనుల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం పట్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. అమిత్ షా వస్తున్న సందర్భంగా ఎలాంటి నిరసనలకు, ఆందోళనలకు పిలుపులేకున్నా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబుతో పాటు, మిగతా నాయకులను, కార్యకర్తలను, ఇతర వామపక్ష పార్టీల నాయకులనంతా ముందురోజే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికే పద్ధతుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పూనుకోవడాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఇప్పటికే రాష్ట్రంలో కొంత మంది బీజేపీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో మేము అధికారంలోకి రాబోతున్నామని నిన్న అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదం. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న సీట్లే గల్లంతవుతాయి. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని గెలుస్తామని కలలుగంటుందో అర్థంకావడంలేదు. నిజామాబాదు ప్రాంతంలో పసుపు ఎక్కువ ఉత్పత్తి అవుతుందని అమిత్‌షా చెప్పినప్పటికీ, ఈ బోర్డుకు కావాల్సిన యంత్రాలు తదితర పరికరాలకు ప్రతిపాదనలు గాని, కేటాయింపులు చేయలేదు. పసుపు బోర్డు ప్రాంతంలోని రైతుల సమస్యలపై, కనీస మద్దతు ధరపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇదే కాకుండా, రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుతో పాటు, జాతీయ హోదా కూడా ఇవ్వలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి, రైల్వే కోచ్ ఏర్పాటుకు కూడా నిధుల కేటాయింపులేదు. ఆదిలాబాదు జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పి బీజేపీ ఎంఎల్‌ఏగా గెలిచిన పాయల్‌శంకర్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఆదిలాబాదు అడవి ప్రాంతంతో పాటు, ఆసిఫాబాద్‌లోని 10మండలాల్లో దాదాపు ఏడు లక్షల ఎకరాల భూమినంతా కాజేసీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, గిరిజనులనంతా ఆ ప్రాంతాల నుంచి తరిమేసే కార్యక్రమానికి పూనుకుంటున్నది. కేంద్ర ప్రభుత్వం వత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జీవోని తెచ్చింది. రాష్ట్ర అభివృద్ధికి, హక్కులకు, నిధులకు, సామాజిక న్యాయానికి, రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి వ్యతిరేకంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ నేపథ్యంలో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్న బీజేపీని ఓడిరచడానికి సీపీఐ(ఎం)తో సహా, ఇతర వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తాయి.

# ఒక్క ఇంజెక్షన్‌తో 100 కేజీల బరువు ఇట్టే కరిగిపోతుంది..!

ప్రస్తుతం ఈ మెడిసిన్ అన్ని అనుమతులతో అందుబాటులోకి వచ్చేసిందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ఫార్మా దుకాణాల్లోనూ లభిస్తుందని చెప్పారు. అధిక బరువుతో బాధపడుతూ, ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ మందు మంచి ఫలితాలనిస్తుందని చెప్పారు. ఇక ఈ మందు వాడకం విషయానికి వస్తే.. ఈ మెడిసిన్ వారానికి ఒకసారి ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఊబకాయం, అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గడానికి నానా తంటాలు పడుతుంటారు. కొందరు సులభంగా, వేగంగా సమస్య పరిష్కారం కోసం చూస్తుంటారు. దీని కారణంగానే మార్కెట్ కొవ్వు తగ్గించే మాత్రలు, సప్లిమెంట్లు, పౌడర్లు, ఇంజెక్షన్లు విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే భారతదేశ మార్కెట్లోకి అడుగుపెట్టింది అధిక బరువును తగ్గించే మందు. డెన్మార్క్‌కు చెందిన నోవో నార్డిస్క్ అనే ఫార్మా కంపెనీ వెగోవీ అనే కొత్త మెడిసిన్‌ని భారత మార్కెట్లోకి విడుదల చేసింది. నోవో నార్డిస్క్ జూన్ 24న భారతదేశంలో బరువు తగ్గించే మందు వెగోవీని ప్రారంభించింది. నోవో నార్డి




స్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మంగళవారం ఈ మెడిసిన్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం ఈ మెడిసిన్ అన్ని అనుమతులతో అందుబాటులోకి వచ్చేసిందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ఫార్మా దుకాణాల్లోనూ లభిస్తుందని చెప్పారు. అధిక బరువుతో బాధపడుతూ, ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ మందు మంచి ఫలితాలనిస్తుందని చెప్పారు. ఇక ఈ మందు వాడకం విషయానికి వస్తే.. ఈ మెడిసిన్ వారానికి ఒకసారి ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దీని ధరలు డోసును బట్టి మారుతూ ఉంటాయని అన్నారు. 0.25 ఎంజీ, 0.5 ఎంజీ, 1 ఎంజీ డోసుల ధర నెలకు రూ. 17,345 (వారానికి రూ. 4,366) ఉంటుంది. 1.7 ఎంజీ డోసుకు నెలకు రూ. 24,280బీ 2.4 ఎంజీ డోసుకు నెలకు రూ. 26,015 ఖర్చవుతుందని స్పష్టం చేశారు.

# అనంత అంబానీకి జీతం ఎంతో తెలుసా?

వ్యాపార పర్యటనల సమయంలో అనంత్ అంబానీ తనకు లేదా తన భార్యకు, సహాయకులకు అయ్యే ప్రయాణ, ఆహారం, వసతి ఖర్చులను కూడా తిరిగి చెల్లిస్తారు. బిలియనీర్ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన ముగ్గురు తోబుట్టువులలో మొదటివాడు అయిన అనంత్ అంబానీకి వార్షిక జీతం ఎంతో తెలుసా? అక్షరాల రూ. 1020 కోట్లతో పాటు కంపెనీ లాభాలపై కమీషన్‌తో సహా అనేక భత్యాలు ఉంటాయని సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ హోల్డర్ల నోటీసు ప్రకారం ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఆసియాలోని అత్యంత ధనవంతులైన కవలలు ఆకాష్, ఇషా, అనంత్ ల ముగ్గురు పిల్లలు 2023లో ఆయిల్‌టుటెలికాంఅండ్‌రిటైల్ సమ్మేళనం బోర్డులోకి నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా చేరగా, చిన్న కుమారుడు అనంత్ ఈ సంవత్సరం ఏప్రిల్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా, ఈ ముగ్గురూ ఎటువంటి జీతం తీసుకోలేదు. 202324 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కరికి రూ. 4 లక్షల రుసుము , రూ. 97 లక్షల లాభంపై కమీషన్ చెల్లించారు. అయితే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, 30 ఏళ్ల అనంత్ అంబానీ జీతం, ఇతర ముఖ్యమైన నిబంధనలకు అర్హులు అవుతారు. ఆదివారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన నోటీసులో రిలయన్స్ ఈ నియామకానికి వాటాదారుల ఆమోదం కోసం పోస్టల్ బ్యాలెట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. 2023లో జరిగిన నియామకాలు భారతదేశంలోని అత్యంత విలువైన కంపెనీలో వారసత్వ ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. 2002లో వారి తండ్రి మరణం తర్వాత తోబుట్టువుల వైరాన్ని నివారించడానికి అంబానీ చేసిన ప్రయత్నంగా చాలా మంది దీనిని భావిస్తున్నారు. ఇషా రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ల బోర్డులో ఉన్నారు. ఇటీవల ఏర్పడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో చేరారు. ఆకాష్ టెలికాం వ్యాపారానికి నాయకత్వం వహిస్తున్నారు. అనంత్ మెటీరియల్స్, పునరుత్పాదక ఇంధన విభాగంతో సంబంధం కలిగి ఉన్నారు. అతను ప్రొఫెషనల్ మేనేజర్లతో దగ్గరగా పనిచేస్తాడు. పోస్టల్ బ్యాలెట్‌లో అనంత్ జీతం, ఇతర భత్యాలు సంవత్సరానికి రూ. 10 కోట్ల నుండి రూ. 20 కోట్ల వరకు ఉంటాయని రిలయన్స్ తెలిపింది. సదుపాయాలు, భత్యాలలో వసతి (ఫర్నిష్డ్ లేదా ఇతరత్రా) లేదా దానికి బదులుగా ఇంటి అద్దె భత్యం ఉంటాయి. గ్యాస్, విద్యుత్, నీరు, ఫర్నిషింగ్, మరమ్మతుల వినియోగానికి ఖర్చులు, లేదా అలవెన్సుల రీయింబర్స్‌మెంట్ తో కూడిన ఇంటి నిర్వహణ భత్యం, ఆధారపడినవారు సహా స్వీయ, కుటుంబ సభ్యులకు సెలవు ప్రయాణ రాయితీ అని జోడిరచింది.



తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# అమ్మాయిల ఫేవరెట్ హీరో.. కానీ సొంత ఇల్లు కూడా లేదట



2003లో హీరోగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు 25కు పైగా సినిమాల్లో నటించాడు. తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ మెరిశాడు. క్రేజీ హీరోగా అమ్మాయిల కలల రాకుమారుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.

కానీ ఇప్పటివరకు ఈ క్రేజీ హీరోకు సొంతంగా ఒక్క ఇల్లు కూడా లేదట. సాధారణంగా సినిమా సెలబ్రిటీలంటే పెద్ద పెద్ద భవనాల్లో ఉంటారనుకుంటారు చాలా మంది. అలాగే లగ్జరీ కార్లలో తిరుగుతుంటారనుకుంటారు. ఇక పార్టీలు, ఫంక్షన్లు అంటూ నిత్యం విందులు, వినోదాల్లో మునిగితేలుతుంటారని అభిప్రాయపడుతుంటారు. అయితే అందరి జీవితం ఒకేలా ఉండదన్నట్లు ఈ టాలీవుడ్ హీరోకు కనీసం సొంత ఇల్లు కూడా లేదట. 25 ఏళ్లుగా సినిమా ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రాపర్టీ కూడా కొనుక్కోలేదట. అయితే ఇటీవలే పెళ్లి చేసుకోవడంతో సొంతిల్లు కొనుక్కున్నానంటున్నాడు. ఇంతకీ ఆ హీరో ఎవరనుకుంటున్నారా? అతను మరెవరో కాదు ఒకప్పటి లవర్ బాయ్, హ్యాండ్సమ్ హీరో సిద్ధార్థ్. తమిళ్, తెలుగులో అనేక సినిమాల్లో నటించి హిట్స్ కొట్టిన ఈ హీరో ఒకప్పుడు ఓ రేంజ్ లో వెలిగాడు. అమ్మాయిలకు ఫేవరెట్ హీరో అయిపోయాడు. కానీ ఆ తర్వాత వరుసగా పరాజయాలు పలకరించడంతో కాస్త వెనక బడ్డాడు. అయినా తన ప్రయత్నాలు ఆపడం లేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్నాయి. సిద్ధార్థ్ నటించిన 3దీనఖ సినిమా జులై 4 రిలీజ్ కానుంది. ఈ సినిమా ఓ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ సొంతింటి కల అనే కథాంశంతో తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రమోషన్స్ లో భాగంగా సిద్ధార్థ్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాల గురించి మాట్లాడాడు. ఇదే సందర్భంగా తన సొంతింటి గురించి మాట్లాడారు.

జైనాబ్‌తో పెళ్లి తర్వాత అఖిల్ మొదటి ఇన్‌స్టా పోస్ట్.. ఈ టాలీవుడ్ హీరో కమ్ డైరెక్టర్ ఒకప్పుడు స్వీట్స్ అమ్మాడు. 'నేను సినిమా పరిశ్రమకు వచ్చి సుమారు 25 ఏళ్ళు అయింది. నా సగం జీవితం సినిమాల్లోనే గడిపాను. కానీ నేను ఇప్పటివరకు ఒక్క ప్రాపర్టీ కూడా కొనుక్కోలేదు. నాకు సొంత ఇల్లు, ల్యాండ్ లాంటివీ ఏమీ లేవు. అయితే ఇటీవలే నాకు పెళ్లి అయి బాధ్యతలు పెరిగాయి అందుకే రెండు నెలల క్రితమే ఒక సొంతిల్లు కొనుక్కున్నాను. అది కూడా నాకు, అదితికి కామన్ గా ఉన్న డ్రీం హౌస్. మా ఇద్దరికి ఒక ఇల్లు ఉండాలని ఆశపడి కొనుక్కున్నాం. పెళ్లి ఎప్పుడు చేసుకుంటాను, ఇల్లు ఎప్పుడు కొంటాను అని మా పేరెంట్స్ ఎదురుచూసేవారు. ఇప్పుడు వాళ్ల కోరికలు తీరాయి' అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చాడు. కాగా కొన్ని నెలల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడీ హ్యాండ్సమ్ హీరో.

# బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్స్‌ను వెంటాడుతున్న ఆకస్మిక మరణాలు



కాంటా లగా గర్ల్ షెఫాలీ మరణంతో.. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక బిగ్ డిబేట్ నడుస్తోంది. ఆ షోలో పాల్గొన్న నటీనటులు హఠాత్తుగా చనిపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఇదంతా యాదృశ్చికంగానే జరుగుతున్నా... చర్చ మాత్రం ఇప్పుడా షోపైకి మళ్లింది. ఇంతకూ ఏంటా షో...మన తెలుగులోనూ ఆ షో రన్ అవుతోంది. మనదగ్గర కూడా ఇలాంటి సడెన్ డెత్ చోటు చేసుకుందా..?


సోమదాస్ చాతన్నూర్, జయశ్రీ రామయ్య, మన తెలుగు డైరెక్టర్ సూర్యకిరణ్%ా% వీళ్లందరూ చనిపోయారు. వీళ్లందరి మరణం యాదృశ్చికమే. కానీ వీళ్లందరికీ ఒక కామన్ లింక్ ఉంది. అదే బిగ్‌బాస్‌షో. వీరంతా బిగ్‌బాస్ షోలో పాల్గొన్నవారే. షెఫాలీ జరివాలా, బిగ్ బాస్ 13లో పాల్గొన్న ప్రముఖ నటి, 42 ఏళ్ల వయసులో శుక్రవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటుతో చనిపోయింది. 2002లో 'కాంటా లగా' మ్యూజిక్ వీడియోతో యువతను ఉర్రూతలూగించింది షెఫాలీ. అయితే ఆమె ఎలా చనిపోయిందన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. పోలీసుల విచారణ జరుగుతోంది. షెఫాలీకి డిప్రెషన్, ఎపిలెప్సీ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. షెఫాలీతోపాటు షోలో పాల్గొన్న కొంతమంది నటులు చిన్న వయసులోనే మరణించారు. సిద్ధార్థ్ శుక్లా, బిగ్ బాస్ 13 విజేత, 2021లో 40 ఏళ్ల వయసులో గుండెపోటుతో మరణించాడు. శుక్లాకు యూత్‌లో మంచి క్రేజుంది. ప్రత్యూషా బెనర్జీ, బిగ్ బాస్ 7 పాల్గొంది. 2016లో ఆత్మహత్య చేసుకుంది. టీవీ కార్యక్రమాలతో ప్రత్యూషా ఫ్యామిలీ ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక స్వామి ఓం, బిగ్ బాస్ 10లో కాంట్రవర్సీలు క్రియేట్ చేసిన కంటెస్టెంట్. 2021లో కోవిడ్19 కారణంగా చనిపోయాడు. సోనాలీ ఫోగట్, బిగ్ బాస్ 14లో పాల్గొన్న పొలిటికల్ లీడర్. 2023లో 42 ఏళ్ల వయసులో గుండెపోటుతో మరణించింది. ఇక సోమదాస్ చాతన్నూర్ మలయాళం బిగ్‌బాస్ సీజన్ 1లో పార్టిస్పేట్ చేశాడు. 2021లో కోవిడ్‌తో చనిపోయాడు. జయశ్రీ రామయ్య, బిగ్ బాస్ కన్నడ సీజన్ 3లో కనిపించిందీ నటి, 2020లో ఆత్మహత్య చేసుకుంది. మానసిక సమస్యల కారణంగా చనిపోయినట్లు రిపోర్టులో తేలింది. 'బిగ్ బాస్ సీజన్ 1' పార్టిసిపెంట్ కత్తి మహేష్ సైతం ఆకస్మికంగా కన్నుమూశారు. 2021లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స అందించినప్పటికీ.. పరిస్థితి విషమించి కన్నుమూశారు. తెలుగు బిగ్‌బాస్‌షోలో పాల్గొన్న సత్యం డైరెక్టర్ సాయికిరణ్ కూడా పచ్చ కామెర్లు, గుండెపోటుతో చనిపోయారు. 2024 మార్చి 11న చెన్నైలో అనారోగ్యంతో కన్నుమూశారాయన. సూర్యకిరణ్, 'సత్యం', 'ధన 51' వంటి సినిమాలను డైరెక్ట్ చేశాడు. బాలనటుడిగా 200కు పైగా చిత్రాల్లో నటించాడు. ఇలా గుండెపోటు, ఆత్మహత్య, కోవిడ్19 వంటి కారణాలతో వీరంతా చనిపోయారు. కంటెస్టెంట్ మరణాలకు బిగ్‌బాస్ షోకు ఎలాంటి సంబంధం లేదు. యాదృశ్చికంగా చోటు చేసుకున్న సంఘటనలే .కానీ వీరంతా బిగ్‌బాస్ షోలో పాల్గొనడంతో చర్చ బిగ్‌బాస్‌పైకి మళ్లింది.

# స్లిమ్ సీక్రెట్ చెప్పేసిన లయ..

టాలీవుడ్ ఇండస్ట్రీలో అందం, అభినయంతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ లయ. తెలుగులో వరుస సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. పెళ్లి తర్వాత చాలా కాలంపాటు సినిమాలకు దూరంగా ఉన్న లయ.. ఇప్పుడు తమ్ముడు సినిమాతో రీఎంట్రీ ఇస్తుంది. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే ఆడియన్స్ ముందుకు రాబోతుంది.

తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు లయ. ఒకప్పుడు అందం, అభినయంతో జనాల హృదయాలను గెలుచుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ సహజ నటన, సంప్రదాయ పద్ధతిలో కనిపిస్తూ తనదైన నటనతో మెప్పించింది. కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు లయ. ఒకప్పుడు అందం, అభినయంతో జనాల హృదయాలను గెలుచుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ సహజ నటన, సంప్రదాయ పద్ధతిలో కనిపిస్తూ తనదైన నటనతో మెప్పించింది. కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉండిపోయింది లయ. కానీ కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ చేస్తూ రీల్స్ షేర్ చేసింది. అలాగే కొన్నాళ్ల క్రితం యూట్యూబ్ కు ఛానల్ కు ఇంటర్వ్యూకు ఇచ్చి మరోసారి తెలుగువారి ముందుకు వచ్చింది. ఇక ఇప్పుడు తెలుగులోకి కంబ్యాక్ అవుతుంది లయ. ప్రస్తుతం తమ్ముడు చిత్రంలో కీలకపాత్రలో నటిస్తుంది. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ఆడియన్స్ ముందుకు రానుంది. అయితే లయ ఇప్పటికీ హీరోయిన్ మెటీరియల్. ప్రస్తుతం ఆమె వయసు 43 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ 30 ఏళ్ల భామలాగే కనిపిస్తుంది. తాజాగా తన బ్యూటీ సీక్రెట్ రివీల్ చేసింది. తన ఫిట్నెస్ సీక్రెట్ ఏమి లేదని.. యోగా, జిమ్ లాంటివి కాకుండా కేవలం మితంగా తినడం మాత్రమే అంటుంది లయ. పెళ్లికి ముందు నుంచి తాను తక్కువగానే తింటానని.. ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నానని తెలిపింది. కడుపు నిండుగా తినడం అన్నది ఎంతవరకు జరగలేదని.. అందుకే సన్నగా ఉన్నట్లు తెలిపింది. ఇక నాన్ వెజ్ అసలు తినదట. కానీ వంటకాలన్నీ స్పైసీగా ఉంటాయని.. పప్పు, కూరలు అన్నంలో ఎక్కువగా ఉండేలా చూసుకుంటానని తెలిపింది. వాటన్నింటిని తానే స్వయంగా తయారు చేసుకుంటుందిట. బయట ఫుడ్ తినదట. ప్రస్తుతం నితిన్ హీరోగా నటిస్తున్న తమ్ముడు సినిమాలో హీరోకు అక్క పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది.





# పెళ్లైన తర్వాత కూడా పుస్తకం పట్టుకుంటోన్న దిల్ రాజు భార్య..

టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు 2020లో తేజస్వినిని రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరికి ఒక అన్వి రెడ్డి బాబు ఉన్నాడు. ఈ మధ్యన సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారింది తేజస్విని. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటోంది. గతంలో కంటే ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది దిల్ రాజు భార్య తేజస్విని. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటోంది. ఇటీవల తన భర్తతో కలిసి పారిస్ వెకేషన్ కు వెళ్లొచ్చిన ఆమె ఆ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెటిజన్లను అమితంగా ఆకట్టుకున్నాయి. కాగా దిల్ రాజుతో పెళ్లి తర్వాత మొదటిసారి తేజస్విని ఓ ఛానల్ కి ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా తన చదువు, విద్యార్హతలు అలాగే దిల్ రాజుతో వివాహం తదితర విషయాలపై ఓపెన్ గా మాట్లాడిరది. 'నేను హైదరాబాద్ లోనే పుట్టి పెరిగాను. నా స్టడీ అంతా హైద్రాబాద్ లోనే లేడీస్ స్కూల్ , కాలేజీల్లోనే సాగింది. సెయింట్ యాన్స్ లో స్కూలలో చదువుకున్నాను శ్రీ చైతన్యలో ఇంటర్ పూర్తి చేశాను. ఆ తర్వాత కస్తూరిబా గాంధీ కాలేజీలో డిగ్రీ చదివాను. నాచారం సెయింట్ పియస్ కాలేజీలో బయో కెమిస్ట్రీలో పిజి చేశాను. మా అమ్మ హైకోర్టు అడ్వొకేట్. ఆమె కోసం పిజి తర్వాత పెండేకంటి లా కాలేజీలో లా చదివాను. లా చదువుతున్నప్పుడే దిల్ రాజుతో నా వివాహమైంది. పెళ్లి అయ్యాక కూడా చదివాను. 2024 లోనే లా పూర్తి చేశాను. నేను స్టడీస్ లో మంచి స్టూడెంట్ నే' అని చెప్పుకొచ్చింది తేజస్విని.

దిల్ రాజు భార్యకు క్లాసికల్ డ్యాన్స్ లోనూ మంచి ప్రావీణ్యముంది. గతంలో ఆమె పలు పర్ఫార్మెన్స్ లు కూడా ఇచ్చింది. ఇక దిల్ రాజుతో వివాహం గురించి మాట్లాడుతూ.. 'అసలు మా ఫ్యామిలీకి సినిమాలకు కనెక్షన్ చాలా తక్కువ. ఏడాదికి ఒక సినిమాకి వెళ్లేవాళ్లం. దిల్ రాజు గారిని మొదట డైరెక్టర్ అనుకున్నాను. తర్వాతనే ఆయన నిర్మాత అని తెలిసింది. మొదట ఫ్లైట్ లోనే మా పరిచయం జరిగింది. ప్రేమగా మారింది. ఆ తర్వాత తర్వాత దిల్ రాజు గారే మా ఇంట్లో ఎవర్ని అడగాలో చెప్తు అడిగి ఒప్పిస్తా అన్నారు. మా ఇంట్లో చాలా స్ట్రిక్ట్. మా పెద్దమామ, పిన్ని, చిన్నమామ చాలా స్ట్రిక్ట్. మా పిన్ని, మామ ఎవరూ ఈ పెళ్లికి ఒప్పుకోలేదు. అసలు వద్దన్నారు. అందులోను రెండో పెళ్లి అనేసరికి అస్సలు వద్దన్నారు. కానీ అందర్నీ ఒప్పించి మేం పెళ్లి చేసుకున్నాం'అని తేజస్వని చెప్పుకొచ్చింది.


# ఐదేళ్లుగా సినిమాల్లేవ్.. ఇప్పుడు ఒక్కో మూవీకి 40 కోట్లు



సాధారణంగా భారతీయ సినిమా ఇండస్ట్రీలో హీరోలకు మాత్రమే భారీగా రెమ్యునరేషన్లు ఉంటాయి. హీరోయిన్ల విషయంలో ఓ సినిమాకు రూ. 10 కోట్లు ఇస్తేనే గొప్ప. అలాంటిది ఈ క్రేజీ హీరోయిన్ మాత్రం ఒక్కో సినిమాకు రూ. 40 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటోంది. సినిమా ఇండస్ట్రీలో హీరోలతో పోల్చితే హీరోయిన్ల రెమ్యునరేషన్లు చాలా తక్కువ. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లుగా చెలామణి అవుతోన్న దీపికా పదుకునే, అలియా భట్, కరీనా కపూర్, కత్రినా కైఫ్, కియారా అద్వానీ తదితరులు కూడా 20 కోట్లకు పైగా రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారు. ఇక దక్షిణాదిలో నయనతార, రష్మిక మందన్నా, త్రిష, సమంత లాంటి క్రేజీ హీరోయిన్లు ఒక్కో సినిమాకు రూ. 10 కోట్లు తీసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే హీరోయిన్ మాత్రం నెక్స్ట్ లెవెల్. భాషతో సంబంధం లేకుండా ఒక్కో సినిమాకు రూ. 3040 కోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకుంటోంది. తద్వారా భారతీయ సినిమాలో చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటోన్న హీరోయిన్ గా ఈ ముద్దుగుమ్మ రికార్డుల కెక్కింది. బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ సినిమాల్లోనూ నటించిన ఈ సొగసరికి అంతర్జాతీయ స్థాయిలోనూ మంచి గుర్తింపు ఉంది. హాలీవుడ్ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఇంటర్నేషనల్ ఈవెంట్‌ల తో గ్లోబల్ బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. త్వరలోనే తెలుగు ఆడియెన్స్ ను కూడా పలకరించేందుకు రెడీ అవుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ఈ అందాల తారనే హీరోయిన్ గా ఎంపికైంది. ఈ పాటికే చాలా మందికి అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? యస్. తను మరెవరో కాదు ప్రియాంక చోప్రా.

# బీచ్ ఒడ్డున బికినీలో అక్కాచెల్లెళ్ల ముద్దులాట..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. లక్ష్మీ కళ్యాణం సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన కాజల్.. మొదటి సినిమాతోనే తన అందంతో తెలుగువారి గుండెలను కొల్లగొట్టింది. ఇక ఆ సినిమా తరువాత కాజల్ వెనక్కి తిరిగి చూసుకోలేదు. కుర్ర హీరోలు, సీనియర్ హీరోలు అని తేడా లేకుండా కాజల్.. అందరితో రొమాన్స్ చేసి స్టార్ హీరోయిన్ గా మారింది. సమంత, తమన్నా, అనుష్క లాంటి స్టార్ హీరోయిన్లకు గట్టి పోటీ ఇచ్చి వారితో పాటే టాప్ హీరోయిన్ గా మారింది. ఇక కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే కాజల్ పెళ్లి పీటలు ఎక్కింది. తన చిన్ననాటి స్నేహితుడు అయినా గౌతమ్ కిచ్లును వివాహమాడిరది. సాధారణంగా వివాహం అయిన తరువాత హీరోయిన్స్ సినిమాలకు గ్యాప్ ఇస్తారని అందరికీ తెల్సిందే. కానీ, కాజల్ మాత్రం పెళ్లి తరువాత కూడా వరుస సినిమాలు చేసి ఆశ్చర్యపరిచింది. ఇక అంతేకాకుండా పెళ్లి అయిన ఏడాదిలోపే ఒక బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా కూడా మారింది. అదేంటి.. కాజల్ ఇలా చేసింది. తల్లిగా మారితే అవకాశాలు ఏం వస్తాయి. ఇక అక్క, వదిన పాత్రలకు మాత్రమే ఈ చిన్నది పరిమితమని చెప్పకొచ్చారు. కాజల్ మాత్రం .. తన అందంతో పెళ్లి తరువాత కూడా హీరోయిన్ ఛాన్స్ లు పట్టేసింది. బాలయ్య సరసన భగవంత్ కేసరిలో నటించింది. ఇప్పుడు కన్నప్ప సినిమాలో పార్వతి దేవిగా కనిపించి ప్రేక్షకులను మెప్పించింది. ప్రస్తుతం కాజల్ చేతిలో రెండు ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ఇక సినిమాల విషయం పక్కన పెడితే.. కాజల్ కొద్దిగా సమయం దొరికినా కుటుంబంతో కలిసి సమయం గడిపేస్తుంటుంది. ఏ వెకేషన్ కు వెళ్లినా ఆమె పక్కన చెల్లి నిషా కూడా ఉండాల్సిందే. నిషా అగర్వాల్.. అక్క గుర్తింపుతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సోలో సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఈ చిన్నది.. ఆ తరువాత కొన్ని సినిమాలు చేసినా ఆశించిన ఫలితం దక్కపోయేసరికి పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యిపోయింది. ఇక ఈ అక్కాచెల్లెళ్లు ఒక్క చోట కలిశారు అంటే రచ్చ రచ్చనే. ఎప్పుడు ఏదో ఒక వెకేషన్ లోనే కాదు.. ఇంటివద్ద కూడా వీరు కలిసి చేసిన వీడియోస్ నెట్టింట వైరల్ గా మారిన విషయం తెల్సిందే. తాజాగా ఈ ముద్దుగుమ్మలిద్దరూ తమ ఫ్యామిలీస్ తో కలిసి వెకేషన్ కు వెళ్లారు. ఆ వెకేషన్ లో అందరికన్నా ఈ అక్కాచెల్లెళ్ళిద్దరూ ఎక్కువ ఎంజాయ్ చేసినట్లు కనిపిస్తుంది. బీచ్ ఒడ్డున బికినీలో అగార్వల్ సిస్టర్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. బ్లాక్ బికినీలో నిషా.. వైట్ బికినీలో కాజల్.. బీచ్ ఒడ్డున కూర్చొని ఒకరికి ఒకరు ముద్దులిస్తూ తమ ప్రేమను చూపించారు. ఇక కాజల్ - నిషా బీచ్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇప్పటికీ వన్నె తగ్గకుండా ఇద్దరు అందగత్తెలు.. తమ గ్లామర్ తో కుర్రాళ్లకు నిద్రపట్టనివ్వకుండా చేస్తున్నారు. ఈ ఫోటోలు చూసిన అభిమానులు .. సూపర్.. సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# గిల్ ఫ్రెండ్ ఔట్.. మాజీ క్రికెటర్ ప్లేయర్ ఇన్..

భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇప్పుడు భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడటానికి సిద్ధంగా ఉంది. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సాయి సుదర్శన్‌కు ప్లేయింగ్ 11 నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. సాయి సుదర్శన్ తన తొలి మ్యాచ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు.

గిల్ ఫ్రెండ్ ఔట్.. మాజీ క్రికెటర్ ప్లేయర్ ఇన్.. 2వ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఇదే? టెండూల్కర్‌ఆండర్సన్ ట్రోఫీ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్ గెలిచింది. ఆ తర్వాత ఇంగ్లీష్ జట్టు సిరీస్‌లో 10తో ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో సాయి సుదర్శన్ టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతను విఫలమైంది. ఆ తర్వాత రెండవ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్‌ను తొలగించే అవకాశం ఉంది. యువ బ్యాట్స్‌మన్ స్థానంలో మాజీ క్రికెటర్ కొడుకుకు ఆడే అవకాశం లభించవచ్చు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇప్పటివరకు టీమ్ ఇండియా ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఇటువంటి పరిస్థితిలో, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన ప్రత్యేక ఆటగాడికి అవకాశం ఇవ్వడం ద్వారా చరిత్రను మార్చడానికి ప్రయత్నించవచ్చు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు సాయి సుదర్శన్ దూరం కావొచ్చు.. : భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇప్పుడు భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడటానికి సిద్ధంగా ఉంది. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సాయి సుదర్శన్‌కు ప్లేయింగ్ 11 నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. సాయి సుదర్శన్ తన తొలి మ్యాచ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్ మైదానంలో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో నాల్గవ బంతికి అతను సున్నా వద్ద ఔటయ్యాడు.

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందే టీమిండియాకు బ్యాడ్ న్యూస్.. : ఆసీస్ దూల తీర్చుతోన్న ఆ శాపం.. హ్యాట్రిక్ ఐసీసీ ట్రోఫీలు మిస్

రెండవ ఇన్నింగ్స్‌లో కూడా అతను 48 బంతుల్లో 30 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో సాయి 4 ఫోర్లు కొట్టాడు. అతనికి నంబర్ 3 స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. కానీ త్వరగా అవుట్ కావడంతో, జట్టుపై ఒత్తిడి పెరిగింది. దీని కారణంగా సాయి సుదర్శన్‌ను ఎడ్జ్‌బాస్టన్‌లో ప్లేయింగ్ 11 నుంచి తొలగించవచ్చని చెప్పవచ్చు.

సాయి సుదర్శన్ స్థానంలో మాజీ క్రికెటర్ కుమారుడు.. : ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్ సాయి సుదర్శన్ స్థానంలో ఇండియా ఎ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్‌కు గౌతమ్ గంభీర్ అవకాశం ఇవ్వవచ్చు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అభిమన్యు ఈశ్వరన్ రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండవ అనధికారిక మ్యాచ్‌లో, ప్రతికూల పరిస్థితుల్లో 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. కానీ, ఆ తర్వాత అతను డెహ్రాడూన్‌లో భూమిని కొని క్రికెట్ స్టేడియం నిర్మించాడు. దానికి తన కొడుకు పేరు మీద అభిమన్యు క్రికెట్ అకాడమీ అని పేరు పెట్టాడు. ఒక ఇంటర్వ్యూలో, అభిమన్యు ఈశ్వరన్ తండ్రి, "నేను డెహ్రాడూన్‌లో వార్తాపత్రికలు పంపిణీ చేసేవాడిని, ఐస్ క్రీం అమ్మేవాడిని. నేను %జA% డిగ్రీ పూర్తి చేసినప్పుడు, క్రీడకు ఏదైనా తిరిగి ఇవ్వాలనుకున్నాను. దేవుడు నాకు క్రికెట్ ఆడే కొడుకును ఇవ్వడం నా అదృష్టం" అని చెప్పుకొచ్చాడు.

అభిమన్యు ఈశ్వరన్ చాలా కాలంగా జట్టులో సభ్యుడిగా.. : గత కొన్ని సిరీస్‌లకు అభిమన్యు ఈశ్వరన్‌కు టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. లీడ్స్ టెస్ట్‌లో అభిమన్యు కంటే ముందు సాయి సుదర్శన్‌కు అవకాశం ఇచ్చినందుకు కెప్టెన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియాలో చాలా ట్రోల్ అయ్యాడు. కానీ, ఇప్పుడు అతనికి ఎడ్జ్‌బాస్టన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపికైన జట్టులో, అభిమన్యు ఈశ్వరన్ అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు సాధించాడు. అతను 103 మ్యాచ్‌ల్లో 7841 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 27 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు చేశాడు. అతని సగటు 48.70. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కరుణ్ నాయర్ 24 సెంచరీలు సాధించగా, కేఎల్ రాహుల్ 19 సెంచరీలు, సాయి సుదర్శన్.

# ఒకే మ్యాచ్‌లో 19 వికెట్లు..!

## ఈ రికార్డ్ బద్దలవ్వడం కష్టమే బ్రదర్.. ఆ తోపు బౌలర్ ఎవరంటే?

ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 19 వికెట్లు తీయడం అనేది క్రికెట్ చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టం. ఇది కేవలం బౌలర్ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, అతని సహనం, వ్యూహాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ రికార్డును ఇప్పటివరకు ఏ బౌలర్ కూడా అధిగమించలేకపోయాడు. క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుతాలు, మరెన్నో రికార్డులు నమోదయ్యాయి. కొన్ని రికార్డులు బ్రేక్ అయితే, మరికొన్ని మాత్రం పదిలంగా ఉండిపోతాయి. అలాంటి అభేద్యమైన రికార్డులలో ఒకటి 69 సంవత్సరాల క్రితం ఇంగ్లండ్ ఆఫ్‌స్పిన్నర్ జిమ్ లేకర్ సృష్టించిన ఒకే మ్యాచ్‌లో 19 వికెట్లు పడగొట్టడం. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయి, ఈ రికార్డును బద్దలు కొట్టడం ఇప్పటికీ అసాధ్యంగానే మిగిలిపోయింది.



యాషెస్ సిరీస్ సాక్షిగా.. 1956 యాషెస్ సిరీస్ ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీకి వేదికైంది. సిరీస్‌లో భాగంగా ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్ లేకర్ కెరీర్‌లో, అలాగే క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయం. మొదటి మూడు టెస్టుల్లో ఇరు జట్లు ఒక్కో విజయం సాధించి, ఒకటి డ్రాగా ముగియడంతో సిరీస్ 11తో సమంగా ఉంది. ఈ మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావించారు. లేకర్ ప్రదర్శనతో అంతా మాయం..

ఈ మ్యాచ్‌లో జిమ్ లేకర్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 37 పరుగులిచ్చి 9 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియాను 84 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఇది ఒక అద్భుతమైన ప్రదర్శన, కానీ రెండో ఇన్నింగ్స్‌లో అతను సృష్టించిన రికార్డు అసాధారణం. రెండో ఇన్నింగ్స్‌లో లేకర్ 53 పరుగులిచ్చి 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా నిలిచాడు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 19 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. రికార్డు ప్రాముఖ్యత.. ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 19 వికెట్లు తీయడం అనేది క్రికెట్ చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టం. ఇది కేవలం బౌలర్ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, అతని సహనం, వ్యూహాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ రికార్డును ఇప్పటివరకు ఏ బౌలర్ కూడా అధిగమించలేకపోయాడు. ఆధునిక క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ ఆధిపత్యం చెలాయిస్తున్న తరుణంలో, ఈ రికార్డు మరింత విలువైనదిగా నిలుస్తుంది. జిమ్ లేకర్ సాధించిన ఈ అద్భుత రికార్డు క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిరది. ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, అసాధ్యం అనుకున్నది కూడా సాధ్యం అని నిరూపించిన ఒక జ్ఞాపకం. 69 సంవత్సరాలు గడిచినా, ఈ రికార్డు ఇప్పటికీ అభేద్యంగానే ఉంది, భవిష్యత్తులో కూడా అలానే ఉంటుందని ఆశిద్దాం. జిమ్ లేకర్ పేరు క్రికెట్ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# పట్టుబిగించిన దక్షిణాఫ్రికా



జింబాబ్వేతో తొలి టెస్ట్ రెండోరోజే దక్షిణాఫ్రికా పూర్తిగా పట్టు బిగించింది. ముల్డెర్ (4వికెట్లు), యూసుఫ్, కేశవ్ మహరాజ్ (చెరి 3 వికెట్లు) రాణించడంతో జింబాబ్వే 251 పరుగులకే ఆలౌటైంది. విలియమ్స్ (137) శతకం సాధించాడు. దీంతో సఫారీలకు 167 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ఆదివారం ఆఖరికి వికెట్ నష్టానికి 49 పరుగులు చేయడంతో సఫారీల ఆధిక్యం 216 పరుగులకు చేరింది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 418/9 వద్ద డిక్లేర్ చేసింది. తాత్కాలిక కెప్టెన్ కేశవ్ మహరాజ్ టెస్ట్‌ల్లో 200 వికెట్లు సాధించిన తొలి సఫారీ స్పిన్నర్‌గా రికార్డులకెక్కాడు. రెండోరోజు ఆటలో జింబాబ్వే సారథి ఇర్విన్‌ను అవుట్ చేసిన 35 ఏళ్ల కేశవ్ ఈ ఫీట్ అందుకున్నాడు.



# మన మహిళలకు రెండో విజయం

ఎఎఫ్‌సీ మహిళల ఆసియా కప్ ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నీలో భారత సీనియర్ జట్టు జోరు కొనసాగిస్తోంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత మహిళలు 40తో తైమూర్ లెసెతె జట్టును చిత్తు చేశారు. వింగర్ మనీషా కళ్యాణ్ (12, 80ని.) రెండు, అంజూ (58ని.), లిండా కోమ్ (86ని.) చెరో గోల్ సాధించారు. తొలి మ్యాచ్‌లో మనోళ్లు 130తో మంగోలియాపై నెగ్గారు. ఈ రెండో విజయంతో..మొత్తం ఆరు పాయింట్లతో భారత మహిళలు గ్రూప్ టాపర్‌గా నిలిచారు.

# క్రికెట్‌లో మొత్తం 9 రకాల డక్ అవుట్లు ఉన్నాయని మీకు తెలుసా?

క్రికెట్‌లో మొత్తం 9 రకాల డక్ అవుట్లు ఉన్నాయని చాలా మందికి తెలియకపోవచ్చు. మరి ఆ 9 డకౌట్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందా.. కొంతమంది డకౌట్, గోల్డెన్ డక్, డైమండ్ డక్ గురించి తెలుసే ఉంటుంది. కానీ ఇవే కాకుండా ఇంకా చాలా ఉన్నాయి. డక్ అవుట్, గోల్డెన్ డక్.. సాధారణంగా క్రికెట్‌లో ఓ బ్యాటర్ పరుగులేమీ చేయకుండా సున్నాకి అవుట్ అయితే అతను డకౌట్ అయినట్లు భావిస్తారు. అలాగే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటైతే దాన్ని గోల్డెన్ డక్ అభివర్ణిస్తాడు. ఇలా డక్ అవుట్లు క్రికెట్ 9 రకాలు ఉన్నాయనే సంగతి బహుషా చాలా మంది క్రికెట్ అభిమానులకు కూడా తెలియకపోవచ్చు. మరి ఆ 9 రకాట డకౌట్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

డక్ అవుట్, గోల్డెన్ డక్.. సాధారణంగా క్రికెట్‌లో ఓ బ్యాటర్ పరుగులేమీ చేయకుండా సున్నాకి అవుట్ అయితే అతను డకౌట్ అయినట్లు భావిస్తారు. అలాగే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటైతే దాన్ని గోల్డెన్ డక్ అభివర్ణిస్తాడు. ఇలా డక్ అవుట్లు క్రికెట్ 9 రకాలు ఉన్నాయనే సంగతి బహుషా చాలా మంది క్రికెట్ అభిమానులకు కూడా తెలియకపోవచ్చు. మరి ఆ 9 రకాట డకౌట్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఫస్ట్ ది డకౌట్ గురించి మీకు తెలిసిందే. జీరోకి అవుట్ అయితే దాన్ని డకౌట్‌గా పేర్కొంటారు. ఒక రెండోది గోల్డెన్ డక్.. బ్యాట్స్‌మన్ ఎదుర్కొన్న మొదటి బంతికే అవుట్ అయితేనే గోల్డెన్ డక్ అని అంటారు. అతను 1 బంతికి 0 పరుగులు చేసి ఏ విధంగా అవుటైనా గోల్డెన్ డక్‌గా పేర్కొంటారు. ఫస్ట్ ది డకౌట్ గురించి మీకు తెలిసిందే. జీరోకి అవుట్ అయితే దాన్ని డకౌట్‌గా పేర్కొంటారు. ఒక రెండోది గోల్డెన్ డక్.. బ్యాట్స్‌మన్ ఎదుర్కొన్న మొదటి బంతికే అవుట్ అయితేనే గోల్డెన్ డక్ అని అంటారు. అతను 1 బంతికి 0 పరుగులు చేసి ఏ విధంగా అవుటైనా గోల్డెన్ డక్‌గా పేర్కొంటారు. 3- సిల్వర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని రెండవ బంతికి సున్నా పరుగుల వద్ద అవుట్ అయితే దాన్ని సిల్వర్ డకౌట్ అంటారు.




4- బ్రాంచ్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని మూడవ బంతికి ఖాతా తెరవకుండానే అవుట్ అయితే దాన్ని బ్రాంచ్ డక్ అంటారు. అంటే.. అతను మూడు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా ఏ విధంగా అవుటైనా దాన్ని బ్రాంచ్ డక్‌గా పేర్కొంటారు. 7- పెయిర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అంటారు. అంటే, అతను మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి, రెండవ ఇన్నింగ్స్‌లో కూడా డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అవుట్ అంటారు. 8- కింగ్ పెయిర్ డక్: ఒక టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్‌లలో ఎదుర్కొన్న మొదటి బంతికే బ్యాట్స్ మాన్ అవుట్ అయితే, దానిని కింగ్ పెయిర్ డక్ అవుట్ అంటారు. 9- లాఫింగ్ డక్ : ఒక బ్యాట్స్‌మన్ ఇన్నింగ్స్ చివరి బంతికి డకౌట్ అయితే, దానిని లాఫింగ్ డక్ అవుట్ అంటారు. ఉదాహరణకు లేదా టెస్ట్ మ్యాచ్‌లో చివరి ఓవర్ చివరి బంతికి అతను డకౌట్ అయితే దానిని లాఫింగ్ డక్ అవుట్ అంటారు. అసలు డక్ అవుట్ అని ఎందుకు అంటారంటే? డక్ అంటే ఇంగ్లీషులో బాతు అని అర్థం. క్రికెట్, బాతుల మధ్య సంబంధం ఏంటంటే..? మనం సాధారణంగా సున్నా వచ్చినప్పుడు ఉపయోగించే పదం గుడ్డు. సున్నా బాతు గుడ్డు ఆకారంలో ఉన్నందున, దానిని క్రికెట్‌లో బాతు అంటారు. అందువల్ల సున్నాకి అవుట్ అయితే, దానిని డక్ అవుట్ అంటారు.




# 'నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా'.. ?

రిషభ్ పంత్‌కు గతంలో ఓ భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. 2022లో జరిగిన కారు ప్రమాదంలో పంత్ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతడికి శస్త్ర చికిత్స చేసి కాపాడారు. టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో అదరగొడుతున్నాడు. తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. ఎన్నో రికార్డులను నెలకొల్పాడు. పంత్‌కు గతంలో ఓ భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. 2022లో జరిగిన కారు ప్రమాదంలో పంత్ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతడికి శస్త్ర చికిత్స చేసి కాపాడారు. యాక్సిడెంట్ అయి హాస్పిటల్‌కు తీసుకెళ్లగానే డాక్టర్‌ను చూసిన పంత్.. 'నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా' అని ప్రశ్నించాడట. ఈ విషయాన్ని పంత్‌కు చికిత్స అందించిన డాక్టర్ దిన్షా పార్దీవాలా తెలిపారు. పంత్‌కు జరిగిన ఘోరమైన యాక్సిడెంట్ గురించి దిన్షా వెల్లడిరచారు. 'హాస్పిటల్‌కు తీసుకొచ్చే సమయానికి పంత్ కుడి మోకాలు భాగం పక్కకు జరిగిపోయింది. కుడి చీలమండకు కూడా పెద్ద గాయం అయింది. అతడి శరీరంలో పలు చోట్ల గాజు పెంకులు ఉన్నాయి. చర్మం చీరుకుపోయింది అలాంటి పరిస్థితుల్లో హాస్పిటల్‌కు వచ్చిన పంత్.. 'నేను మళ్లీ ఆడగలానా' అని అడిగాడు' అని డాక్టర్ గుర్తు చేసుకున్నారు. 'అంత పెద్ద ప్రమాదం నుంచి అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ ప్రమాదంలో అతడి రక్తనాళాలు దెబ్బతినలేదు. దీంతో ప్రధాన అవయవాలకు ఇబ్బంది కలగలేదు. మోకాలికే పెద్ద దెబ్బ తగిలింది. చర్మం బాగా చీరుకుపోవడంతో కదలడానికి చాలా ఇబ్బంది పడ్డాడు. బ్రష్ చేయడానికి కూడా చాలా కష్టపడేవాడు. పంత్ మోకాలికి సర్జరీ చేసి నాలుగు లిగ్మెంట్లను అమర్చాం' అని డాక్టర్ తెలిపారు. దాదాపు రెండేళ్లు విశ్రాంతి తీసుకున్న పంత్ 2024లో తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in